## క్లుప్తంగా

### రాజకీయ మనుగడ కోసమే లడ్డూ నాటకం



తిరుమలలో ఎమ్మెల్సీ నర్తు రామారావు దంపతులు

ఇచ్ఛాపురం రూరల్: రాజకీయ మనుగడ కోసమే చంద్రబాబు లడ్డూ విషయంలో నాటకాలు ఆడుతున్నారని ఎమ్మెల్సీ నర్తు రామారావు దుయ్యబట్టారు. శనివారం తిరుపతిలో వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న ఆయన స్థానిక విలేకరులకు ప్రకటన విడుదల చేశారు. వైఎస్ జగన్ తన సుదీర్ఘ పాదయాత్ర తరువాత కాలినడకన వెళ్లి శ్రీవారిని దర్శించుకున్న విషయం చంద్రబాబు మరిచిపోయారా అని ప్రశ్నించారు. చంద్రబాబుకు వెంకన్న స్వామి సద్బుద్ధి ప్రసాదించాలని స్వామిని కోరుకున్నానని తెలిపారు.

### రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపిక



విద్యార్థులను అభినందిస్తున్న హెచ్‌ఎం దుర్గాప్రసాద్ పాఢి

కంచిలి: మండలంలోని నువాగడ గ్రామంలో గిరిజనాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఆశ్రమ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో ఆడేందుకు అర్హత పొందారు. ఇటీవల జిల్లా కేంద్రంలోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో జరిగిన పోటీల్లో ప్రతిభ కనబరచడంతో జిల్లా తరఫున రాష్ట్రస్థాయిలో ఆడేందుకు అర్హత సాధించారు. ఖోఖో విభాగంలో ఎంపికైన హేమంత్ సబర, రునా సబర, కుజుమ్ రోహిత్, సంతోష్ మండల్‌ను, పీఈటీ దాసరి తిరుపతిని హెచ్‌ఎం దుర్గాప్రసాద్ పాఢి శనివారం అభినందించారు.

### విజేతలకు అభినందనలు



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు, న్యాయ నిర్ణేతలు

టెక్కలి: స్వర్ణాంధ్ర– 2047 కార్యక్రమం పేరుతో ప్రభుత్వం నిర్వహించిన మండల స్థాయి వక్తృత్వ పోటీల్లో టెక్కలి జీహెచ్ పాఠశాలకు చెందిన ఆర్.రష్మిక, వ్యాసరచన పోటీల్లో పోలవరం జెడ్పీహెచ్ పాఠశాలకు చెందిన కె.జాహ్నవి విజేతలుగా నిలిచారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం రోణంకి శ్రీనివాసరావు, న్యాయ నిర్ణేతలు తాళభద్ర ధర్మారావు, గుజ్జు ధనుంజయరెడ్డి తదితరులు విద్యార్థులను అభినందించారు.

### పరిసరాల శుభ్రత పాటించాలి



చెత్తతో సంపద తయారీ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్, ఎంపీటీసీ

సోంపేట: ప్రతిఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పాలవలస సర్పంచ్ మర్ల హేమలత, ఎంపీటీసీ సభ్యురాలు దుమ్ము రూపావతి అన్నారు. పాలవలసలో శనివారం చెత్తతో సంపద తయారీ కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు మర్ల శంకరరావు, దుమ్ము ఢిల్లీరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### కొత్తమ్మతల్లి జాతరపై సమీక్ష



సమీక్ష నిర్వహిస్తున్న ఆర్డీఓ సుదర్శనదొర

కోటబొమ్మాళి : అక్టోబర్ 1 నుంచి 3 వరకు జరగనున్న కొత్తమ్మతల్లి జాతర నిర్వహణపై టెక్కలి ఆర్డీఓ కె.సుదర్శనదొర పలు శాఖల అధికారులతో శనివారం సమీక్షించారు. జాతరకు వస్తున్న భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పక్కాగా ఏర్పాట్లు చేయాలని ఆర్డీఓ ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఆర్.అప్పలరాజు, ఎంపీడీఓ కె.ఫణీంద్ర కుమార్, డీఎల్‌పీఓ ఐ.వి.రమణ, విద్యుత్ ఏఈ బి.వి.సురేష్ పాల్గొన్నారు.

### రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

టెక్కలి రూరల్: మండలంలోని విక్రంపురం సమీపంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్‌కు తీవ్రగాయాలయ్యాయి. టెక్కలి నుంచి కోటబొమ్మాళి వైపు ఆటో వెళ్తుండగా విక్రంపురం సమీపంలో వెనుక నుంచి గుర్తు తెలియని వాహనం ఢీకొంది. ఈ ఘటనలో ఆటో డ్రైవర్ రాజేష్‌కు తీవ్రగాయాలు కావడంతో వెంటనే టెక్కలి జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై టెక్కలి పోలీసులు వివరాలు సేకరించారు.



కాశీబుగ్గ: ఉల్లాసపేట వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు, నాయకులు



టెక్కలి: వైభవ వేంకటేశ్వరస్వామికి పూజలు చేస్తున్న వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జి పేరాడ తిలక్, భార్గవి దంపతులు, నాయకులు

# చంద్రబాబు పాపానికి ప్రక్షాళన

- రాజకీయ స్వార్థం కోసమే తిరుపతి లడ్డూపై ఆరోపణలు
- ఆలయాల్లో పూజలు నిర్వహించిన వైఎస్సార్‌సీపీ నాయకులు



కవిటి:బెలగాంలో ప్రత్యేక పూజల్లో పంచాయతీ నాయకులు



కవిటి: జగతిలో పూజల్లో పాల్గొన్న ఎంపీపీ కె.పద్మ, ప్రకాష్, పార్టీ శ్రేణులు

టెక్కలి: చంద్రబాబు ఎన్నికల హామీల నుంచి తప్పించుకోవడానికి తిరుమల తిరుపతి వేంకటేశ్వరస్వామి లడ్డూ కల్తీ జరిగిందంటూ కోట్లాది ప్రజల మనోభావాలతో ఆటలాడుకున్నారని, దేవుడు కూడా క్షమించని విధంగా చంద్రబాబు చేసిన మహాపాపానికి ప్రక్షాళన జరగాలని వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జి పేరాడ తిలక్ అన్నారు. తిరుపతి లడ్డూ కల్తీ జరిగిందనే చంద్రబాబు దుష్ప్రచారంపై ప్రక్షాళన కోసం వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు శనివారం టెక్కలి వైఎస్సార్ జంక్షన్‌లో వైభవ వేంకటేశ్వర ఆలయంలో తిలక్‌తో పాటు సతీమణి నందిగాం జెడ్పీటీసీ భార్గవి దంపతులు హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తిలక్ మాట్లాడుతూ లడ్డూ కల్తీ వ్యవహారంపై అసలు నిజాలు బయట పెట్టేందుకు తిరుమలకు వెళ్లేందుకు సిద్ధమైన ప్రతిపక్ష నాయకుడు వైఎస్ జగన్‌ను అడ్డుకోవడంతో చంద్రబాబు అసలు బండారం బయట పడిందన్నారు. లడ్డూ కల్తీ విషయంలో సుప్రీంకోర్టు జడ్జీతో దర్యాప్తు చేయాలని తిలక్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంతబొమ్మాళి, కోటబొమ్మాళి జెడ్పీటీసీలు పి.వసంత్‌రెడ్డి, డి.వెంకట్రావు, నందిగాం ఎంపీపీ ఎన్.శ్రీరామ్మూర్తి, నాయకులు ఆర్.మల్లయ్య, వై.చక్రవర్తి, పి.రమేష్, ఎస్.హేమసుందర్‌రాజు, ఎ.రామారావు, సత్తారు సత్యం, చిన్ని జోగారావు, ఎ.రాహుల్, జి.అప్పలరెడ్డి, జి.మోహన్‌రెడ్డి, కె.కామేష్, బి.మోహన్‌రెడ్డి, ఎస్.భీమారావు, కె.నారాయణమూర్తి, జె.జయరాం, హెచ్.వెంకటేశ్వర్రావు, కె.సంజీవ్, కె.రామరాజు, ఎస్.శంకర్, డి.సిమ్మన్న, చుక్క గున్నమ్మ, పి.మోహన్, ఎస్.సుధాకర్, ఎ.విష్ణు, మురళీరెడ్డి, రాములమ్మ, టి.జగ్గారావు, నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ ఉల్లాసపేట వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ డోకి రామారావు, నాయకులు పానిల శ్రీనివాస్, డొక్కరి దానయ్య, ఉంగ సాయికృష్ణ, ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్, బోర కృష్ణారావు, మల్లా సురేష్, బెల్లాల శ్రీనివాస్, శంకర్ పండా, సనపల సింహాచలం, బత్తిని లక్ష్మణరావు, పప్పల ప్రసాదరావు, గౌరీ త్యాడీ, నాగేశ్వర బృందావన్, అగ్గున సూర్యారావు, బోర భగవతి, ఉరిటి కామేశ్వరరావు, అండ కోదండయ్య, సవర సోమేష్, పిచ్చుకల అజయ్, బమ్మిడి శశి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కవిటి: రాష్ట్రంలో అవినీతి, బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతంతో పాలనను గాడితప్పించి చివరకు తిరుమల వెంకన్న లడ్డూపై రాజకీయం చేస్తున్న చంద్రబాబుకు సద్బుద్ధి ప్రసాదించు స్వామీ అని కవిటి ఎంపీపీ కడియాల పద్మ, మండల కన్వీనర్ కడియాల ప్రకాష్ కోరారు. శనివారం జగతి ఆంజనేయస్వామి సన్నిధిలో పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆర్‌బెలగాం పోలమ్మ అమ్మవారి ఆలయంలో పంచాయితీ నేతలు పూజలు చేశారు. కార్యక్రమంలో నాయకులు కె.ప్రకాష్, పి.నేతాజీ, దేవరాజ్ సాహూ, కె. భీమసేన్, పి.శ్రీరాములు, వై.అశోక్, ఎం.నాగేశ్వరరావు, ఎం.ఈశ్వరరావు, డి.నేతాజీ, రవిప్రధాన్, బి.మురళి, కె.పొట్టెయ్య, పి.కృష్ణారావు, డి.సతీష్, వై.రామయ్య, నర్తు జగన్నాధరావు, బి.తుంబయ్య, దాసు, హనుమంతు, నారాయణస్వామి, భద్రాచలం, పి.జయరావు, తులసయ్య, బృందావన్, సంతోష్ సాహూ, కె.వల్లభరావు, కె.గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



టెక్కలి: వేంకటేశ్వర ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్



కంచిలి: వెంకన్నను దర్శించుకుంటున్న ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, నాయకులు



సోంపేట: మోకాళ్లపై నిలబడి పూజలు చేస్తున్న ఎంపీపీ నిమ్మన దాస్, జెడ్పీటీసీ యశోద తదితరులు

కంచిలి: తిరుపతి లడ్డూ ప్రసాదం కల్తీ జరిగిందంటూ అసత్య ఆరోపణలు చేసి ముఖ్యమంత్రి చంద్రబాబు హిందువుల మనోభావాలను దెబ్బతీశారని ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి అన్నారు. శనివారం కంచిలిలోని వెంకటేశ్వర స్వామి, కంచమ్మతల్లి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పాలిన కామాక్షి, నర్తు శివాజీ, లడ్డుకేశవ పాత్రో, దుర్గాసి ధర్మారావు, కొణపల సురేష్, యారడి ఆనందరావు, గణప సింహాచలం, డొక్కరి బలరాం, ఐదం జయరాం, పైల మోహనరావు, తలగాన తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

సోంపేట: తిరుమల లడ్డూ విషయంలో చంద్రబాబు వ్యవహరించిన తీరు దారుణమని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్, జెడ్పీటీసీ తడక యశోద అన్నారు. సోంపేటలోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం మోకాళ్లపై నిలబడి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శిలగాన బాస్కరరావు, నాయకులు తడక జోగారావు, బతకల మోహనరావు, బుద్దాన శ్రీకృష్ణ, పట్టాభి, రేగు బాలయ్య, పొడుగు కామేష్, బమ్మిడి ధర్మరాజు,దుమ్ము ఢిల్లీరావు, కూర్మారావు, జక్కం రమేష్, తేజ పట్నాయక్, మల్ల వెంకటరమణ, తోట ఢిల్లీ తదితరులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం: తిరుమల లడ్డూ పవిత్రతను దెబ్బతీసేలా అసత్య ప్రచారం చేస్తున్న చంద్రబాబుకి మంచిబుద్ధిని ప్రసాదించాలని కోరుతూ ఇచ్ఛాపురం పట్టణంలోని గిలాయి వీధిలో వేంకటేశ్వరాస్వామి ఆలయంలో శనివారం మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఉలాల భారతిదివ్య, ఎంపీపీ బోర పుష్ప, నర్తు శివాజీ, పట్టణ, మండలాధ్యక్షులు ప్రకాశరావు పట్నాయక్, పి.రాజశేఖర్‌రెడ్డి, కారింగి మోహన్‌రావు, పిలక దేవరాజు, పరపటి కోటిరెడ్డి, సల్ల దేవరాజు, పిలక యాదవరావు, కాళ్ల సత్యం, పిలక విజయ్‌భాస్కర్‌రెడ్డి, రాంజీ, సుగ్గు ప్రేమ్‌కుమార్, బచ్చు జగన్, ఆదిరెడ్డి, చాట్ల తిరుపతి, ఈశ్వర్‌రెడ్డి, బి మహేష్, ఆశిపురుషోత్తం, ఉప్పాడ చిన్నబాబు, బదకల మోహన్‌దాస్, గాంధీ, తేజేశ్వరరావు, లోకేశ్వరరావు, శ్రీనివాస్‌రెడ్డి, పాపయ్య, కిరణ్‌బెహరా తదితరులు పాల్గొన్నారు.

### రాజకీయం లబ్ధి కోసమే..



విలేకరులతో మాట్లాడుతున్న సీదిరి అప్పలరాజు

కాశీబుగ్గ: రాజకీయ లబ్ధికోసమే చంద్రబాబు తిరుమల లడ్డూ కల్తీ జరిగిందంటూ రాద్ధాంతం చేస్తున్నారని మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు దుయ్యబట్టారు. పలాసలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబు ఇటీవల జరిగిన ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతూ కల్తీనెయ్యి అని గట్టిగా సంబోధిస్తూ ఎక్కడ వాడారో తెలియదు అని నెమ్మదిగా వ్యాఖ్యానించడం.. ఇలాంటి రాజకీయాలు దురదృష్టకరమని చెప్పారు. నెయ్యి ట్యాంకర్లు తిరుమలకు చేరుకున్నది జూలై 12, 13వ తేదీలలో అంటే అప్పుడు అధికారంలో ఉన్నది చంద్రబాబు, తిరుమల ఈవోగా ఉన్నది శ్యామలరావు కాదా అని ప్రశ్నించారు. ఎలాంటి ఆధారాలు లేకుండా అసత్యప్రచారం చేస్తూ భక్తులలో అపోహలు సృష్టించడం భావ్యం కాదన్నారు. తాను కుల మత రాజకీయాలకు అతీతమని, ప్రజల తరఫున ప్రశ్నిస్తానని, చేగువేరా తనకు ఆదర్శమని చెప్పుకునే మరో మనిషి ఏమయ్యాడని పవన్‌ను ఉద్దేశించి ప్రశ్నించారు.

## జ్వలించే నిప్పు కణిక భగత్‌సింగ్





పలాస: బ్రాహ్మణతర్లా హైస్కూల్లో భగత్‌సింగ్ జయంతి వేడుకలు

ఇచ్ఛాపురం రూరల్: జ్వలించే నిప్పు కణిక భగత్‌సింగ్ యువతకు స్ఫూర్తి ప్రదాత అని ఎల్‌ఎఫ్‌ఎల్ హెచ్‌ఎం సూర్యనారాయణ అన్నారు. ఇన్నేశుపేట ప్రాథమిక పాఠశాలలో భగత్ సింగ్ 117వ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.శంకరం, ఎం.తారకేశ్వరరావు, పి.దాశరధిలు పాల్గొన్నారు.

టెక్కలి: భగత్‌సింగ్ ఆశయాలను కొనసాగించాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి యుగంధర్ కోరారు. శనివారం స్థానిక ఎస్సీ మేనేజ్‌మెంట్ వసతి గృహంలో భగత్‌సింగ్ జయంతి కార్యక్రమాలను నిర్వహించి చిత్రపటానికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ప్రేమ్‌చంద్, భరత్, సాయి, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

కవిటి: స్వాతంత్ర సమరయోధుడు భగత్‌సింగ్ జయంతిని మండలంలోని పెద్ద ఎర్రగోవింద పుట్టుగ పాఠశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. హెచ్‌ఎం బేజ్జిపల్లి దేవదాసు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పలాస: బ్రాహ్మణతర్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భగత్‌సింగ్ జయంతి నిర్వహించారు.కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్‌ఎం ఎ.మధుబాబు, ఎ.ఐ.వై.ఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోరు వాసుదేవరావు, గోరు విజయలక్ష్మి, ఉపాధ్యాయులు కొయ్యల శ్రీనివాసరావు, రమేష్, పద్మలోచన్, జనార్ధనరావు, చంద్రశేఖర్, పద్మ, శివప్రసాద్, ఈశ్వరరావు, యామిని, కిషోర్, జ్యోతమ్మ, అరుణకుమారి, కృష్ణవేణి, చిన్నారావు, లక్ష్మీభాయి పాల్గొన్నారు.

### అభ్యుదయ కవి జాషువా



ఢిల్లేశ్వరరావును సన్మానిస్తున్న కళాశాల సిబ్బంది

టెక్కలి: అభ్యుదయ కవి గుర్రం జాషువా అని శ్రీకాకుళం ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు అధ్యాపకుడు ఎస్.ఢిల్లేశ్వర్రావు అన్నారు. శనివారం టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో గుర్రం జాషువా జయంతి వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ టి.గోవిందమ్మ, తెలుగు విభాగం అధిపతి వైవీసీహెచ్.లీలాపద్మజ, వైస్ ప్రిన్సిపాల్ బి.సతీష్‌కుమార్, అధ్యాపకులు వి.ల్యూక్‌పాల్ తదితరులు పాల్గొన్నారు.

### పారా లీగల్ వలంటీర్ల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

టెక్కలి: టెక్కలి కోర్టు సముదాయం పరిధిలో పారా లీగల్ వలంటీర్ల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఇన్‌చార్జి జూనియర్ సివిల్ జడ్జి(ఎఫ్ఏసీ) జె.శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పదవీ విరమణ పొందిన వారు, అంగన్‌వాడీ కార్యకర్తలు, వైద్యులు, విద్యార్థులు, న్యాయ విద్యార్థులు, రాజకీయేతర సభ్యులు, సేవాదృక్పథం కలిగిన ప్రభుత్వేతర సంఘం సభ్యులు, మైత్రీ సంఘం సభ్యులు, స్వయం సహాయక సంఘం సభ్యులు అర్హులని పేర్కొన్నారు. పదో తరగతి కనీస అర్హత కలిగిన టెక్కలి, నందిగాం, మెళియాపుట్టి మండలాల అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు రెండు పాస్‌పోర్టు సైజు ఫొటోలు, ఆధార్, విద్యా ధ్రువపత్రాలతో అక్టోబర్ 5 లోగా దరఖాస్తు చేసుకోవాలని, ఎటువంటి పారితోషికం, వేతనాలు చెల్లించరని స్పష్టం చేశారు.

కాశీబుగ్గ: పలాస జూనియర్ సివిల్ జడ్జి కోర్టు పరిధిలో పారాలీగల్ వలంటీర్లుగా సేవలందించేందుకు ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని సివిల్ జడ్జి బి.ఎం.ఆర్.ప్రసన్నలత ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వివరాలకు పలాసలోని మండల న్యాయసేవా సమితిలో సంప్రదించవచ్చన్నారు.

## మాజీ మంత్రి సీదిరి పరామర్శ



బద్రి ప్రకాష్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న సీదిరి అప్పలరాజు

కవిటి: మండలంలోని బిగొనపపుట్టుగ సర్పంచ్, సీనియర్ వైఎస్సార్‌సీపీ నాయకుడు బద్రి ప్రకాష్‌కు మాతృవియోగం కలగడంతో మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు శనివారం పరామర్శించారు. ప్రకాష్ తల్లి బద్రి రవణమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ కడియాల ప్రకాష్, నాయకులు డి.దానయ్య, ఓ.సాయికృష్ణ, బి.కామేశ్వరరావు, ఏ.సూర్యారావు, పి.చిట్టిబాబు, బి.ధర్మారావు, పూడి నేతాజీ, పులకల శ్రీరాములు, ఎం.నాగేశ్వరారావు, దుద్ది సతీష్ తదితరులు పాల్గొన్నారు.

సోంపేట: సోంపేట కోర్టుల సముదాయం బార్ అసోషియేషన్ మాజీ అధ్యక్షుడు సీర నాగభూషణం ఇటీవల అనారోగ్యం బారిన పడి శస్త్రచికిత్స చేయించుకోవడంతో మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు శనివారం పరామర్శించారు. ఆయనతో పాటు పార్టీ నాయకులు కడియాల ప్రకాష్, పూడి నేతాజీ, డి.దానయ్య, యు.సాయికృష్ణ, పైల చిట్టిబాబు, బత్తిని హేమారావు, ఎస్.సూర్యారావు తదితరులు ఉన్నారు.

### పలాస ఆర్‌డీఓగా స్వామినాయుడు

కాశీబుగ్గ: పలాస ఆర్‌డీఓగా వి.స్వామినాయుడును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈయన ప్రస్తుతం రాజమహేంద్రవరంలో పర్యాటకశాఖ రీజనల్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. ప్రస్తుత ఆర్‌డీఓ భరత్‌నాయక్ కర్నూలు జిల్లా పత్తికొండ ఆర్‌డీఓగా బదిలీ అయ్యారు. గత ఏడాది అక్టోబర్ 25న పలాస ఆర్‌డీఓగా విధుల్లో చేరి సార్వత్రిక ఎన్నికలను విజయవంతంగా నిర్వహించారు. డీఎస్పీ పోస్టును వీడి ఆర్డీఓ ఉద్యోగంలో చేరారు.

### విద్యార్థులకు కంటి పరీక్షలు

టెక్కలి: మండలంలోని చాకిపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు శనివారం కంటి పరీక్షలు నిర్వహించారు. స్కూల్ చిల్డ్రన్ ఐ స్క్రీనింగ్ ప్రోగ్రాంలో భాగంగా ఆప్తాల్మిక్ అధికారి రంగారావు ఆధ్వర్యంలో 180 మంది పిల్లలకు కంటి పరీక్షలు చేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్‌ఎం పి.జగదీశ్వరరావు, ఉపాధ్యాయులు కె.దాలయ్య, కె.నారాయణరావు, పి.చిన్నారావు, పి.రుషి, ఆశ వర్కర్ వై.అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

### రేపు టెక్కలిలో ప్రత్యేక ఆధార్ శిబిరం

టెక్కలి: టెక్కలి హెడ్ పోస్టాఫీసులో సోమవారం ఆధార్ నమోదు ప్రత్యేక శిబిరం నిర్వహిస్తున్నట్లు పోస్ట్ మాస్టర్ ఎస్.తిరుపతిరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరంలో ఆధార్‌లో చేర్పులు, మార్పులు తదితర సేవలను అందజేస్తున్నట్లు పేర్కొన్నారు.

### ఉత్తమ ఫలితాల సాధనకు కృషి



రికార్డులు తనిఖీ చేస్తున్న డీవీఈఓ తవిటినాయుడు

కంచిలి: ఇంటర్మీడియట్‌లో ఉత్తమ ఫలితాల సాధనకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని డి.వి.ఈ.ఓ. ఎస్.తవిటినాయుడు పేర్కొన్నారు. కంచిలి ప్రభుత్వ జూనియర్ కళాశాలను శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను తనిఖీ చేసి అధ్యాపకులతో అత్యవసర సమావేశమయ్యారు. కళాశాల సమస్యలపై సమీక్షించారు.అసంపూర్తిగా నిలిచిన అదనపు భవనాన్ని పూర్తిచేసేందుకు ఉన్నతాధికారులకు నివేదించామని తెలిపారు.

### ఉత్సాహంగా ఫ్రెషర్స్ డే

కోటబొమ్మాళి: కోటబొమ్మాళి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ఫ్రెషర్స్ డే ఆద్యంతం అలరించింది. జూనియర్ విద్యార్థులకు సీనియర్లు ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంతోషిణి, అధ్యాపకులు సూర్యనారాయణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సొంతింటి కల నెరవేరుస్తాం



మాట్లాడుతున్న పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష



కవిటి:శిలగాం లేఅవుట్ అల్లేరులో అవగాహన కల్పిస్తున్న ఎంపీపీ కడియాల పద్మ

కాశీబుగ్గ: పేదల సొంతింటి కలను కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. మందస మండలం భేతాళపురంలో శనివారం మన ఇళ్లు మన గౌరవం కార్యక్రమం శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు పీరుకట్ల విఠల్, దాసరి తాతారావు, భావన దుర్యోధన, లబ్బ రుద్రయ్య, ఎంపీడీఓ తిరుమలరావు, ఏపీఎం హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

కవిటి: ప్రభుత్వం మన ఇల్లు మన గౌరవం పేరిట ఇంటినిర్మాణాల్ని వేగవంతం చేసేందుకు ఉద్దేశించిన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ కడియాల పద్మ అన్నారు. ఈ మేరకు మండల ప్రత్యేక అధికారి డా కె అప్పలస్వామి, హౌసింగ్ ఇంజనీర్ సాయికుమార్‌తో కలిసి శిలగాం సమీపంలోని అల్లేరు కాలనీలో ఇంటినిర్మాణ లబ్ధిదారులతో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది మన్మధరావు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సోంపేట: మండలంలో అసంపూర్తిగా ఉన్న ఇళ్ళ నిర్మాణాలు పూర్తిచేయాలని ఎంపీడీఓ బి.వెంకటరమణ అన్నారు. శనివారం జింకిభద్ర, బెంకిలి పంచాయతీల పరిధిలో మన ఇళ్లు–మన గౌరవం కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ తామాడ పద్మావతి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కంచిలి: అసంపూర్తిగా ఉన్న ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని ఎంపీడీఓ వి.నీరజ కోరారు. కేసరపడ సచివాలయంలో గృహనిర్మాణ లబ్ధిదారులతో సమావేశమయ్యారు. పెద్దశ్రీరాంపురంలో డ్వామా ఏపిఓ జి.ధనుంజయ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు బొడ్డపాడు యువకుడు



జానపద విభాగం విజేత మద్దిల దిలీప్

కాశీబుగ్గ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం డిపార్ట్‌మెంట్ ఆఫ్ యూత్ సర్వీసెస్, సెట్‌శ్రీ ఆధ్వర్యంలో శ్రీకాకుళంలో శనివారం రాత్రి నిర్వహించిన యువజనోత్సవం–2024లో పలాస మండలం బొడ్డపాడు గ్రామానికి మద్దిల దిలీప్ రాణించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. జిల్లా స్థాయి జానపద పోటీలలో విజేతగా నిలిచాడు. దీంతో స్వగ్రామం బొడ్డపాడులో దిలీప్‌ను పలువురు గ్రామస్తులు అభినందించారు.

### పోలీసుల అదుపులో ఆకతాయిలు

కాశీబుగ్గ: పలాస మండలం గరుడఖండి పంచాయతీ గూళ్లూరు–బెండిగేటు గ్రామాల మధ్య అమ్మాయిలకు ఈవ్‌టీజింగ్ చేస్తున్న పలువురు యువకులను కాశీబుగ్గ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. శనివారం రాత్రి అసభ్యకర పదజాలంతో ఈవ్‌టీచింగ్ చేయగా బాధితురాలు 100కు కాల్ చేయడంతో తక్షణమే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని నిందితులను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

### పౌష్టికాహారంతో ఆరోగ్యం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అశోక్

ఇచ్ఛాపురం రూరల్ : పిల్లలకు సరైన పౌష్టికాహారం అందించినప్పుడే సంపూర్ణ ఆరోగ్యంతో చురుగ్గా ఉంటారని ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ అన్నారు. శనివారం ఇచ్ఛాపురం ఎంపీడీఓ సమావేశ మందిరంలో పోషకాహార మాసోత్సవాల ముంగింపు కార్యక్రమం నిర్వహించారు. గర్భిణులకు సీమంతం నిర్వహించి బహుమతులు అందజేశారు. సీడీపీఓ పురాణం నాగరాణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ బోర పుష్ప, ఎంపీడీఓ కార్యాలయ సీనియర్ సహాయకులు కె.రామారావు, జనసేన నాయకుడు దాసరి రాజు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

### ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం



మందులు అందజేస్తున్న వైద్య సిబ్బంది, నాయకులు

సోంపేట: ఆరోగ్యంపై ప్రతిఒక్కరూ శ్రద్ధ వహించాలని వైఎస్సార్‌సీపీ నాయకుడు కర్రి కామేశ్వరరావు అన్నారు. రుషికుడ్డ గ్రామంలో జెమ్స్ ఆసుపత్రి సౌజన్యంతో శనివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. 500 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అంజేశారు.